ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం | 8 | మార్చి | 2025 | పేజీలు: 8

## జనహిత అన్నపూర్ణ 317వసారి అన్నదాన కార్యక్రమం

2



గొడిసెల లక్ష్మయ్య 25 వ వర్ధంతి సందర్భంగా అన్నదానం

## ప్రభుత్వ భూమి కేసు

# నీరుగారుతుందా

### తహసీల్దార్ పిర్యాదును సైతం లెక్కచేయని పోలీస్ యంత్రాంగం

### అనుమానాలకు తావిస్తున్న ఎమ్మెల్యే, అధికారుల మౌనం



ప్రజాజ్యోతి మార్చి 07(చెన్నూరు) ప్రభుత్వ స్థల రక్షణకై తహసీల్దార్ చేసిన పిర్యాదును సైతం లెక్కచేయకుండా పోలీసులు అక్రమార్కులకు కొమ్ము కాస్తున్నట్లు స్థానికంగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్థానికంగా అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పటికీ ప్రభుత్వ భూములు కబ్జా చేసేందుకు కుట్ర పన్నుతున్న పలువురు బీఆర్ఎస్ అక్రమార్కుల ఆగడాలకు చెన్నూరు నియోజకవర్గంలో అడ్డు లేకుండా పోతుందని, ఇటీవలే ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన హెచ్చరికా బోర్డు కొందరు అక్రమార్కులు మాయం చేయగా, స్థానిక తహసీల్దార్ చెన్నూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా పోలీసులు మాత్రం స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నాయి.

**ఎమ్మెల్యే, ఉన్నతాధికారుల నిర్లక్ష్యమే కారణమా?**

చెన్నూర్ ప్రాంతంలో ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నా, స్థానిక ఎమ్మెల్యే, ఉన్నతాధికారులు ..మిగతా 2లో



### అధిక ఉత్పత్తి, ఆధునిక రక్షణ సాంకేతికతలో

# ఆస్ట్రేలియాతో ముందడుగు

### ఆస్ట్రేలియా కంపెనీల ప్రతినిధులతో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్

రామకృష్ణాపూర్, మార్చి 7(ప్రజాజ్యోతి): బొగ్గు మైనింగ్‌లో అధికోత్పత్తి, యంత్రాలు, ఆధునిక రక్షణ సాంకేతికతలో ఆస్ట్రేలియా కంపెనీలతో ముందడుగు వేస్తామని సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో శు క్రవారం సాయంత్రం జరిగిన 13 ఆస్ట్రేలియా కంపెనీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి సంస్థ రానున్న కాలంలో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతోందని, కనుక భారీ ఖనిజ ఉత్పత్తి యంత్రాలను, అత్యాధునిక రక్షణ, భద్రత వ్యవస్థలను సింగరేణి సమకూర్చుకునే ఉద్దేశంతో ఉందన్నారు. అలాగే సోలార్ విద్యుత్తు ఉత్పాదనను కంపెనీ భారీగా పెంచే ఆలోచన చేస్తుందని, విద్యుత్తును నిల్వ ఉంచుకునే బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టంలకు కూడా తమ వద్ద అవకాశం ఉంటుంది అన్నారు. సింగరేణి సంస్థ చేపట్టనున్న పలు వ్యాపార విస్తరణ చర్యలను కూడా ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ వ్యాపార విస్తరణ చర్యలకు అవసరమైన యంత్రాలు, వ్యవస్థల ఏర్పాటుకు ఆస్ట్రేలియన్ కంపెనీలు సహకరించవచ్చని సూచించారు. ఆస్ట్రేలియా కంపెనీల ఉత్పత్తులను ..మిగతా 2లో



## రబీ వరి ధాన్యం కొనుగోలునకు

# తగు ఏర్పాట్లు చేయాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్7 ,(ప్రజాజ్యోతి) నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో రబీ 2024-25 కాలానికి సంబంధించి వరి ధాన్యం సేకరణ ప్రక్రియ పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రానున్న రబి కాలానికి సంబంధించి పంట విస్తీర్ణం, దిగుబడి అంచనా, తదితర అంశాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. వరి కోతల ప్రక్రియ ప్రారంభం కాగానే, వెంటనే రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. వరి కొనుగోలు కేంద్రాలలో వరికుప్పలు పేరుకోకుండా ఉండేందుకు వీలుగా, మిల్లింగ్ ప్రక్రియ కొరకు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలన్నారు. ఈ ప్రక్రియ సజావుగా జరిగేందుకు సరిపడినంత మంది హమాలీలను, సరిపడినన్ని గన్ని బ్యాగులు, తూకపు యంత్రాలు, తేమయంత్రాలు, టార్పలిన్లు లారీలు, తదితర సామాగ్రిని ..మిగతా 2లో

# రిమ్స్ మెడికల్ కళాశాల డైరెక్టర్ని సన్మానం



**జైనూర్ మార్చి 7 (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లా రిమ్స్ మెడికల్ కళాశాల డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ ను శుక్రవారం రోజున ఆదివాసి మిత్ర వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఆడ వెంకటేష్ రావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానం చేశారు అనంతరం అదిలాబాద్ జిల్లా నుండి అసిఫాబాద్ జిల్లాకు రిపైర్ అయినందున ఆయనకు కలిసి రోగులకు మెరుగైన చికిత్స అందించాలని కోరారు అనంతరం రక్తహీనత వ్యాధి గ్రస్తులు మరియు సుపత్రి కొరకు వచ్చిన మహిళలకు రక్త శాతం తక్కువ ఉంటే వారికి రక్తపు యూనిట్లు అందించాలని చర్చించడం జరిగిందన్నారు

# ప్రభుత్వ భూమి కేసు నీరుగారుతుందా

**మొదటి పేజీ తరువాయి...**

చర్యలు తీసుకోవడం లేదని ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది. ప్రభుత్వ స్థల ఆక్రమణ కోసం దాదాపు 80 లక్షల డీల్ కుదిరిందని, అందులో పోలీస్ అధికారులతో పాటు రెవెన్యూ అధికారులకు సైతం వాటాలు ఉన్నాయనే గుసగుసలు స్థానికంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ భూమిని ఆక్రమించే కుట్ర చేస్తున్న వారిపై చర్యలు చేపట్టాలని తహసీల్దార్ పిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోకపోవడం పట్ల ప్రజలకు నమ్మకం లేకుండా పోతుందని, అట్టి స్థలం గతంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకై ప్రతిపాధించింది కాగా, జర్నలిస్ట్ సంఘాలు సైతం పోలీసుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నాయని, అలాంటి అక్రమార్కులను రక్షిస్తే రానున్న రోజుల్లో ఇదే తంతు కొనసాగుతూ ప్రభుత్వ భూములను మాయం చేసేందుకు మరిన్ని పన్నాగాలు పన్నే అవకాశం లేకపోలేదని, ఇప్పటికైనా ప్రభుత్వ స్థల రక్షణకై తహసీల్దార్ చేసిన పిర్యాదుపై పోలీసులు స్పందిస్తూ ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించే కుట్రలో భాగంగా అట్టి స్థలంలో ఏర్పాటు చేసిన హెచ్చరికా బోర్డును మాయం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# రబీ వరి ధాన్యం కొనుగోలునకు తగు ఏర్పాట్లు చేయాలి

సమకూర్చుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో చివరి క్షణంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించేందుకు ఇప్పటినుంచి తగు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం పక్కదారి పట్టకుండా అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. నిరంతరం పటిష్ట నిఘా ఉంచి వరి ధాన్యం పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఉపేంద్ర రెడ్డి, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం వేణుగోపాల్, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, పరిశ్రమల మేనేజరు నరసింహారెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, రైస్ మిల్లర్లు ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఉత్పత్తి, ఆధునిక రక్షణ సాంకేతికతలో

# ఆస్ట్రేలియాతో ముందడుగు

**మొదటి పేజీ తరువాయి...**

పరిశీలించి మేలైన, లాభదాయకమైన వాటికి అవకాశం ఇవ్వటం జరుగుతుందన్నారు. లాంగ్ వాల్ టెక్నాలజీ, ఇతర సాంకేతికతల్లో, ఓపెన్ కాస్ట్ గనుల్లో ఓబీ బొగ్గు తవ్వకాన్ని మరింత సమర్థంగా నిర్వహించేందుకు, ఉత్పాదకత పెంచేందుకు అవకాశం ఉన్న యంత్ర పరిజ్ఞానం అవసరమై ఉందన్నారు. మెరుగైన దంపుల భద్రత, సమాచార వ్యవస్థలకు కూడా తమ వద్ద అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ విదేశాల్లో ఖనిజాల ఉత్పత్తికి సిద్ధంగా ఉందని, ముఖ్యంగా కీలక ఖనిజాలను ఉత్పత్తి చేయడానికి లాభసాటి భాగస్వామ్యాన్ని సింగరేణి కోరుకుంటుందని తెలియజేశారు. ఆస్ట్రేలియా దేశం నుంచి విచ్చేసిన 13 కంపెనీల ప్రతినిధులు తమ తమ ఉత్పత్తులను సాంకేతికతలను గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సింగరేణి సంస్థ తరఫున సీఎండీఎన్.బలరామ్, డైరెక్టర్(ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (పి అండ్ పి) కె. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్



కోల్ మూమెంట్, జీఎం కో-ఆర్డినేషన్ ఎస్డిఎం సుభాని, జీఎం (సిపిపి) మనోహర్, ఒరిసెంట్, విల్సన్ మైనింగ్ సర్వీసెస్, మైన్సైట్, డీటీఎన్ ఏసియా పసిఫిక్, ఆర్.ఎం.ఈ గ్లోబల్, మినరల్ టెక్నాలజీస్, తదితర కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జనహిత అన్నపూర్ణ 317వ సారి అన్నదాన కార్యక్రమం

## గొడిసెల లక్ష్మయ్య 25 వ వర్ధంతి సందర్భంగా అన్నదానం

**బెల్లంపల్లి, మార్చి 07(ప్రజాజ్యోతి)** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 317 వ సారి శుక్రవారం రోజున బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంభించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని 317 వ సారి దాతల కోరిక మేరకు దాత గొడిసెల లక్ష్మయ్య 25 వ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు కుమారుడు కోడలు గొడిసెల చందు (మురళి)-సుమ దంపతులు, మనుమరాలు మన్నో, మనుమడు హర్ష మరియు కుటుంబ సభ్యులు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి




తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు గొడిసెల చందు(మురళి)-సుమ దంపతులు, మన్నో, హర్ష మరియు జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్, కార్యవర్గ సభ్యులు పెద్ది వినయ్ కుమార్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన తప్పనిసరి

## పట్టణ ఎస్సై జి రాశేఖర్

**రామకృష్ణాపూర్, మార్చి 7(ప్రజాజ్యోతి):** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని పట్టణ ఎస్సై జి రాజశేఖర్ తెలిపారు. గురువారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాల, హాస్టల్లోని విద్యార్థినిలకు సైబర్ అవేర్నెస్ పై అవగాహన కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాల్లో ఆన్లైన్ సైబర్ ఫ్రాడ్ ఒకటని అన్నారు. ఆధునిక టెక్నాలజీ కాలంలో సెల్ ఫోన్ వినియోగం పెరిగిపోయిందని, సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు ఆయన తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు మీకు ఫోన్ చేసి మీ ఏటీఎం, పిన్‌నెంబర్, సీవీవీ, బ్యాంకు ఖాతా



తదితర వివరాలు కోరితే ఇవ్వరాదన్నారు. ఎవరైనా మీకు లాటరీ తగిలింది, మీరు బహుమతులు గెలుచుకున్నారని, మీకు లోన్ వచ్చిందని, వర్క్ ఫ్రం హోం ద్వారా లక్షల్లో డబ్బులు సంపాదించుకోవచ్చని ఆన్లైన్ లింక్స్ పంపిస్తే స్పందించవద్దన్నారు. ఎలాంటి ఆపద సమయంలో సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెండవ ఎస్సై లలిత, ఏఎస్ఐ వెంకన్న, కానిస్టేబుల్ బాలకృష, స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

# రేషన్ బియ్యంపై అధికారుల నిర్లక్ష్యమా... లేక హస్తమా





**భారీగా రేషన్ బియ్యం పట్టివేత**

**బోరజ్ చెక్ పోస్టు వద్ద పోలీసుల తనిఖీలు**

**రూ 15 లక్షల విలువైన 290 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టి వేత**

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 7, (ప్రజా జ్యోతి)** అధికారుల నిర్లక్ష్యం, అసమర్ధ త వల్ల పేదలకు ఉచితంగా అందించాల్సిన రేషన్ బియ్యం అక్రమంగా సరిహద్దులు దాటి పోతున్నాయి. పోలీసుల తని ఖీల్లో విస్తుపోయే చేదు నిజం బయట పడింది. తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం అయిన ఆదిలాబాద్ సరిహద్దు లో ఉన్న బోరజ్ చెక్ పోస్టు వద్ద పోలీసు లు తనిఖీలు చేశారు. ఈ తనిఖీలో రూ 15 లక్షల వి లువైన రేషన్ బియ్యం మహా రాష్ట్ర తరలిస్తుండగా పోలీసు లు పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఐపీఎస్ సూచన మేరకు, ఆదిలాబాద్ డి ఎస్పి జీవన్ రెడ్డి ఆధ్వర్యం లో జైనథ్ సిఐ డి.సాయినాథ్, ఎస్సై వి.పురుషోత్తం, పోలీస్ సిబ్బంది తో బోరజ్ బస్టాండ్ ఎన్ హెచ్ 44 వద్ద నమ్మదగిన సమాచారం మేరకు వాహనలు తనిఖీ నిర్వహిస్తుండగా శుక్ర వారం ఉదయం 8 గం" లకు యు పి 25 ఈ టి 3632 నం బర్ గల లారీలో పిడిఎస్ బి య్యం తరలిస్తున్నారని అను మానం వచ్చి లారీ ని తనిఖీ చేయగా, ప్రభుత్వం పేదలకు ఉచితంగా సరఫరా చేసే నిషే ధిత పిడిఎస్ బియ్యం 290 క్వింటాల్ గా గుర్తించారు. హై దరాబాద్ నుండి మధ్యప్రదేశ్ లోని బాలగట్ కు అక్రమంగా బియ్యం తరలిస్తున్నట్లు విచా రణలో తెలిందని ఈ బియ్యం విలువ సుమారు రూ 15 లక్ష ల వరకు ఉంటుంది అని జైనథ్ సిఐ డి.సాయినాథ్ తెలిపారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి న అదిలాబాద్ డిఎస్పి జీవన్ రెడ్డి అక్రమ బియ్యము, ఇసుక రవాణా చేసే వారి పై ఉక్కు పా దం మోపుతున్నట్లు తెలిపారు. లారీ డ్రైవర్ తహిర్, లారీ ఓన ర్ ఎండి.నజీమ్, బియ్యం సర ఫరా చేస్తున్న వ్యాపారులు నాగనాథ్, షఫీ లపై కేసు న మోదు చేసి నట్లు పోలీసులు తెలిపారు. చాకచక్యంగా అక్ర మంగా తరలిస్తున్న 290 క్విం టాల్ ల పీడీఎస్ బియ్యం లా రి (యు పి 25 ఈ టి 3632) ని పట్టుకున్న ఆదిలాబాద్ డి ఎస్పి జీవన్ రెడ్డి, జైనథ్ సిఐ డి.సాయినాథ్, ఎస్సై పురుషో త్తం, సిబ్బందిని జిల్లా ఎస్పీ గౌ స్ ఆలం ఐపీఎస్ అభి నందిం చారు.

# బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గినప్పుడే సంక్షేమం సాధ్యం






**ఉద్యోగుల పని సంస్కృతి మెరుగు పడాల్సిన అవసరం ఉంది**

**38వ నిర్మాణాత్మక సమావేశంలో సీఎండీ ఎన్.బలరామ్**

**సింగరేణి సుస్థిర భవిష్యత్ కోసం సంపూర్ణ సహకారం**

**ప్రగతితో సంక్షేమమూ కలిసి నడవాలన్నదే మా అభిమతం**

**గుర్తింపు సంఘం అధ్యక్షులు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**రామకృష్ణాపూర్, మార్చి 7(ప్రజాజ్యోతి):** పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవాలంటే సింగరేణి బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గాల్సిన అవసరం ఉందని, అలా జరిగితే ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించడంతోపాటు మరిన్ని నూతన పథకాలను ప్రారంభించుకోవడానికి అవకాశం ఉంటుందని సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తో జరిగిన 38వ నిర్మాణాత్మక సమావేశంలో ఆయన మాట్లాడారు.సింగరేణి సంస్థ బొగ్గు అమ్మకం ధరలు కోల్ ఇండియా ధరల కన్నా, విదేశీ బొగ్గు ధరతో పోల్చితే ఎక్కువగా ఉంటున్నాయని, మన బొగ్గుకు క్రమంగా డిమాండ్ తగ్గుతోందని, ఇది చాలా ఆందోళనకరమని పేర్కొన్నారు. భూగర్భనుల్లో ఉత్పత్తి వ్యయం టన్నుకు 12 నుంచి 16 వేల రూపాయలకు చేరుకుంటుందన్నారు. ఉత్పత్తి ఖర్చు తగ్గించాలంటే ఉద్యోగులు పూర్తి పని గంటలు సద్వినియోగం చేస్తూ యంత్రాలను పూర్తిగా వినియోగించాలన్నారు. గైర్హాజరీలు చేస్తున్న కార్మికులపై తీసుకునే కఠిన చర్యలకు సహకారం అందించాలని, తద్వారా క్రమశిక్షణను పెంచడం సాధ్యమవుతుందని, నాణ్యత పెంపుదలకు మరింత కృషి జరగాలన్నారు. ఈ అంశాలను సవాళ్లుగా స్వీకరించాలన్నారు. నేడు ప్రపంచం థర్మల్ విద్యుత్ నుండి సోలార్ విద్యుత్తు, ఇతర గ్రీన్ ఎనర్జీ విధానాల వైపు అడుగులు వేస్తోంది కనుక సింగరేణి సంస్థ కూడా తన మనుగడ కోసం సోలార్ విద్యుత్తు, కీలక ఖనిజాల ఉత్పత్తి వంటి వ్యాపార విస్తరణ చర్యలను చేపట్టాల్సి వస్తోందన్నారు. కార్మిక సంఘాలు కంపెనీ ఆర్థిక స్థితిగతులు అర్థం చేసుకొని కార్మికుల్ని చైతన్య పరచాలని కంపెనీ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు. అనంతరం సమావేశంలో పాల్గొన్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు,

**సింగరేణి అభివృద్ధిలో కార్మికులు కీలకపాత్ర పోషిస్తుంటారు...**

సింగరేణి అభివృద్ధిలో కార్మికులు కీలకపాత్ర పోషిస్తుంటారని, కంపెనీ అభివృద్ధితోపాటు సంక్షేమానికి కూడా సమ ప్రాధాన్యతనిస్తే సింగరేణికి మంచి భవిష్యత్తు ఉంటుందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గతంలో సింగరేణి సంస్థను కష్టాల నుండి కాపాడడానికి కార్మికులు ఎన్నో త్యాగాలు చేశారని, ఇప్పుడు కూడా కంపెనీని అగ్రస్థానంలో నిలపడానికి కార్మికులు తమ వంతు కృషి చేస్తారన్నారు. అయితే కేవలం కంపెనీ ఉత్పత్తిని మాత్రమే దృష్టిలో పెట్టుకోకుండా కార్మిక సంక్షేమానికి కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్మికులకు సొంత ఇంటి పథకాన్ని రూపొందించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని, సింగరేణి ఆధ్వర్యంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించాలని ఆయన కోరారు.అనంతరం గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పలు సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు.

**కార్మిక సంఘం ద్వారా వివరించిన సమస్యలపై చర్యలు తీసుకుంటం :సి అండ్ ఎండి ఎన్ బలరాం**

గుర్తింపు కార్మిక సంఘం ద్వారా వివరించిన సమస్యలపై చర్యలు తీసుకుంటామని సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు.ఆర్థిక పరమైన సమస్యలపై కమిటీలు వేసి చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్ లో సింగరేణి తరఫున ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలన్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రతిపాదనకు ఛైర్మన్ సానుకూలంగా స్పందించారు. కార్మికులకు సొంత ఇంటి పథకం సాధ్యాసాధ్యాలపై ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్ తో పాటు వివిధ ఏరియా నుండి హాజరైన గుర్తింపు కార్మిక సంఘం ప్రతినిధులు అనేక ఉత్పత్తి సంబంధ సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు.

**సంస్థ ఛైర్మన్ పని విధానానికి ప్రశంసలు**

ఈ సమావేశంలో పాల్గొన్న కార్మిక నాయకులు మాట్లాడుతూ సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ ఎంతో సాదాసీదాగా కార్మికులతో కలిసిపోయి వారి సమస్యలు తెలుసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఆయన ఒక ఛైర్మన్ గా కంటే కార్మిక నాయకునిగా కార్మికుల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారన్నారు. గతంలో కార్మికులు ఛైర్మన్ ని కలవడం అనేది ఎంతో అసాధ్యంగా ఉండేదని, ప్రస్తుతం ఎన్.బలరామ్ ను అందరూ కలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు. ఆయన నిర్వహించిన చైతన్య యాత్రలో కార్మికులు నుండి అనేక సలహాలను ఆయన స్వయంగా విన్నారని, వీటిని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం),ఎల్.వి.సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు(పి అండ్ పి), ఈడీ(కోల్ మూమెంట్) ఎస్ డి.ఎం.సుభానీ, జీఎం(పర్సనల్) ఐఆర్, పీఎం కవితా నాయుడు, జీఎంలు, గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్, వివిధ ఏరియా నుండి హాజరైన గుర్తింపు కార్మిక సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియపై విస్తృత ప్రచారం నిర్వహించాలి:ఎం.దానకిశోర్





మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 07 (ప్రజా జ్యోతి):ఎల్.ఆర్.ఎస్.–2020 పథకంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హత గల వారు రుసుము చెల్లించేందుకు ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత స్థాయిలో ప్రచారం చేపట్టాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.దానకిశోర్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖ కార్యదర్శి బుద్ధ ప్రకాష్ జ్యోతి తో కలిసి ఎంపిక చేయబడిన జిల్లాల కలెక్టర్లు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, రిజిస్ట్రార్ల, సబ్–రిజిస్ట్రార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ ఆయా జిల్లాలో అనుమతి లేని లే–అవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ ప్రక్రియపై ప్రజలకు తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. లే–అవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ దరఖాస్తులలో అర్హులైన దరఖాస్తుదారులు ఈ నెల 31వ తేదీ నాటికి పూర్తి ఫీజు చెల్లించినట్లయితే 25 శాతం ఫీజు తగ్గించేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఈ విషయంపై ఫీజు చెల్లించేందుకు దరఖాస్తుదారులకు వివిధ ప్రసార, ప్రచార మాధ్యమాల ద్వారా సమాచారం అందించి ఫీజు చెల్లించే విధంగా విస్తృత ప్రచారం చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అర్హులైన వారి డాక్యుమెంట్లు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఎల్.ఆర్.ఎస్.–2020 పథకంలో అర్హులైన అభ్యర్థుల నుండి రుసుము చెల్లించే విధంగా జిల్లాలో విస్తృత ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. దరఖాస్తు సమయంలో దరఖాస్తుదారుల మొబైల్ నంబర్, చిరునామా వివరాలు తీసుకోవడం జరిగిందని, వారికి ఫోన్ కాల్ చేసి రుసుము చెల్లింపు వివరాలు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. రుసుము చెల్లింపుదారులు సాంకేతిక సమస్య కారణంగా ఇబ్బందులు పడుతున్నారని, త్వరగా పరిష్కరించి రుసుము చెల్లింపు ప్రక్రియ సజావుగా సాగేలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, లక్షెట్టిపేట సబ్–రిజిస్ట్రార్లు ప్రియాంక, సాయికుమార్, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో ట్రాఫిక్ సమస్య తీర్చండి



**బెల్లంపల్లి, మార్చి 07(ప్రజాజ్యోతి)** పాత బస్టాండ్ నుంచి కాంట వరకు ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని ఎంసీపీఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, పసులేటి వెంకటేష్ ఏసిపి రవికుమార్ కి వినతి పత్రం అందజేత ఎంసీపీఐయు పార్టీ ఆధ్వర్యంలో బెల్లంపల్లిలో ని పాత బస్టాండ్ నుండి కాంటవరకూ ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని ఏసిపి రవికుమార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది అనంతరం జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరిగిపోతుందని పుర విధులలో ట్రాఫిక్ సమస్య ప్రధాన సమస్యగా మారిందని, పార్కింగ్ స్థలం లేక రోడ్లపైనే వాహనాలు నిలుపుతున్నారని, రాత్రి సమయంలో రావలసిన హెవీ వెహికల్స్ ఉదయం రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దుకాణ యజమానులు సైతం షాపుల ముందు ఉన్న కాస్త స్థలాన్ని టీ షాపులకు,, తోపుడుబండ్లకు, జ్యూస్ స్టాళ్లకు, కిరాయిస్తూ పార్కింగ్ స్థలం లేకుండా చేస్తున్నారని రోడ్డుపై వరకు నడిరోడ్డు పైన వాహనాలు పెట్టే పరిస్థితి తీసుకొస్తున్నారని, ఆర్టీసీ బస్సులు కూడా రోడ్డుపైనే ఆపే పరిస్థితి నెలకొందని కావున ప్రజల సౌకర్యార్థం పట్టణంలో పాల్గొని స్థలాన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకొని, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని, హెవీ వెహికిల్స్ ను రాత్రి సమయంలోనే అనుమతించే చర్యలు తీసుకోవాలని షాపుయాజమాన్లతో మాట్లాడి షాపుల ముందు ఉన్న చిన్నచిన్న బండ్లను, తీసే విధంగా చర్యలు తీసుకోవాలని ఏసిపి కి, తెలియజేయడన్ని అదేవిధంగా, మున్సిపల్ కమిషనర్, ఆర్డీవో కి కూడా వినతి పత్రాలు అందజేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం సి పియూ పార్టీ బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్, మండల కార్యదర్శి అరపెల్లి సతీష్, పోలోజు రామకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అవసరాలకు సరిపడా ఇసుక లభ్యతకు చర్యలు: జిల్లా కలెక్టర్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 07 (ప్రజా జ్యోతి):** జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి పనులు, ప్రజల అవసరాలకు సరిపడా ఇసుక లభ్యతను పెంచేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్ లో జిల్లా పంచాయతీ, టి.జి.ఎ.టి.డి.సి., భూగర్భ జల, గ్రామీణ నీటి సరఫరా, ఐ%డ%కార్డ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన భవనాలు, సి.సి. రోడ్లు ఇతర నిర్మాణ పనులతో పాటు ప్రజలకు గృహ నిర్మాణాలకు అవసరమైన ఇసుక లభ్యతను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.జి.ఎ.ఐ.డి.సి. ప్రాజెక్టు అధికారి ఎ.శ్రీకాంత్, భూగర్భ జల శాఖ అధికారి ఎం.దివ్య, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారి స్వామి, ఐ%డ%కార్డ్ ఎ. ఈ.ఈ. జి. విజయ్ భాస్కర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కోతుల బెడదతో బెంబేలెత్తుతున్న జనం

**బెల్లంపల్లి, మార్చి 07(ప్రజాజ్యోతి)** తాండూర్ మండలం మాదారం గ్రామంలో కోతులు చేరడంతో జనాలు ఇబ్బందులు పడుతున్నారు. మాదారంలో కొన్ని ఎల్లగా కోతులు ఇండ్లలో, రోడ్ల వెంబడి విచ్చలవిడిగా తిరుగుతూ వృద్ధులను పిల్లలను భయబ్రాంతులకు గురిచేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఒకప్పుడు ఎక్కడో అడవుల్లో ఉండే కోతులు ఇప్పుడు ఇండ్లలో సంచరిస్తున్నాయి. ఒక్కొక్కసారి గుంపులుగా వచ్చి మనుషులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఇండ్లలో ఎవరు లేకపోతే ఇళ్లల్లోకి వచ్చి తినే వస్తువులు తీసుకువెళ్తున్నాయని స్థానికులు శుక్రవారం వాపోతున్నారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు స్పందించాలని కార్మికులు ప్రజలు కోరుతున్నారు.



# రాష్ట్ర సమాచార కమిషన్‌ను ఏర్పాటు చేయాలి

### మహమ్మద్ కబీర్, వంగరి. ప్రవీణ్

**కాగజ్ నగర్ రూరల్: మార్చి 7 (ప్రజా జ్యోతి)**
తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ ను రాష్ట్ర ప్రభుత్వం త్వరగా ఏర్పాటు చేయాలని సమాచార హక్కు రక్షణ చట్టం –2005 కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహమ్మద్ కబీర్, వంగరి ప్రవీణ్ లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం రోజున కాగజ్ నగర్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో వారు మాట్లాడుతూ రాష్ట్ర సమాచార కమిషన్ పదవి కాలం ముగిసి రెండు సంవత్సరాలు అవుతుందని, అప్పటి నుండి సమాచార కమిషన్ ఏర్పాటు చేయక పోవడంతో సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న వేలాది దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. సమాచార కమిషన్ లేకపోవడంతో ప్రజా సమాచార అధికారులు, మొదటి అప్పిలెట్ అధికారులు సమాచారం అందించడంలో నిర్లక్షం వహించే అవకాశం ఉందని అన్నారు. ప్రజలు కోరే సమాచారం సకాలంలో అందకపోవడం వల్లన చట్టం పైన ప్రజలకు విశ్వాసం పోయే అవకాశం ఉందని అన్నారు. సమాచార హక్కు చట్టం పకడ్బందీగా, పారదర్శకంగా అమలు కావడం కొరకు గతంలో రాష్ట్ర హైకోర్ట్ సూచించిన విధంగా రాష్ట్ర సమాచార కమిషన్ త్వరగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికైనా త్వరగా రాష్ట్ర సమాచార కమిషన్ ను ఏర్పాటు చేసి సమాచార హక్కు చట్టం బలోపేతం గా అమల కొరకు కృషి చేయాలని, రాష్ట్ర ప్రజలకు సహ చట్టంపై నమ్మకం కలిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.

# ఉత్తమ ఫలితాల సాధనకు కసరత్తు

## పర్యవేక్షణ, ప్రత్యేక తరగతులతో మేలు కలిగేనా!

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్7 (ప్రజాజ్యోతి).** పదవతరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు జిల్లా విద్యాశాఖ కసరత్తు చేస్తుంది. ప్రత్యేక ప్రణాళికతో విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో వార్షిక పరీక్షలను రాయడానికి సన్నద్ధం చేస్తున్నారు.నవంబరు మాసం నుండే ప్రత్యేక తరగతులను ప్రారంభించి విషయాలవారిగా సందేహాలను నివృత్తి చేశారు. ప్రత్యేక తరగతులలో భాగంగా ఆయా విషయాల్లో 4 స్లిప్ టెస్టులను నిర్వహించి ఆ ఫలితాలను సమీక్షించారు .వెనకబడిన విద్యార్థులపై మరింత దృష్టి సారించి ప్రగతి సాధించేలా చర్యలు తీసుకున్నారు. గత 2 విద్యాసంవత్సరాలలో పదవతరగతి ఫలితాలలో నిర్మల్ రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది ఈ విద్యాసంవత్సరంలో ప్రథమ స్థానం పదిలం చేసుకోవడాని విద్యాశాఖ సమన్వయంతో చర్యలు తీసుకుంటుంది. విద్యాశాఖ అధికారి ఎప్పటికప్పుడు పాఠశాలలను సందర్శిస్తు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సూచనలు చేస్తున్నారు.





### విద్యాశాఖపై కలెక్టరు ప్రత్యేక దృష్టి

పదవతరగతిలో ఉత్తమ పలితాలతో పాటు నాణ్యమైన విద్యను అందించడానికి కలెక్టరు అభిలాష అభినవ్ ప్రత్యేక దృష్టిని సారించారు.ఆయా పాఠశాలలను సందర్శించి విద్యార్థులను ప్రోత్సహించారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల ప్రగతిపై సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఫలితాలలో వెనకబడటానికి గల కారణాలను తెలుసుకుంటు వాటిని అధిగమించడానికి తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. గురువారం నిర్వహించిన సమీక్షలో ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేస్తు విద్యార్థులు నష్ట పోకుండా చూడాలని సూచించారు.

### ప్రొఫెషనల్ పరీక్షలు ప్రారంభం

పదవతరగతి ప్రీఫైనల్ పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. వార్షిక పరీక్షల తరహాలో నిర్వహించే ఈ పరీక్షలవలన విద్యార్థులు చేసే పొరపాట్లు దిద్దు కోవడానికి అవకాశం కలుగుతుంది .గణితం ,ఆంగ్ల పరీక్షలకు గాను ఓఎం ఆర్ షీట్లను ఇస్తు బోర్డు పరీక్షలపై మరింత అవగాహన కల్పిస్తున్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**బెల్లంపల్లి, మార్చి 07(ప్రజాజ్యోతి)** ఆకెనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జేరిపోతుల రాజేశ్వరి తెలియజేశారు అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో అన్ని రంగాలలో అభివృద్ధిలో మహిళలు అత్యంత కీలకమని ప్రతి పనిలోనూ మహిళలు ముందుండి నడిపించాలని పేర్కొన్నారు. మహిళ దినోత్సవం సంబరాలు అంబరాన్ని అంటాయి ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థుల తల్లులతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలతో శుక్రవారం నాడు పెద్ద ఎత్తున ఆటల పోటీలు నిర్వహించి పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు అనంతరం మహిళలను శాలువాలతో సన్మానించి వారితో కేక్ కట్ చేయించి మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి జేరిపోతుల, ఉపాధ్యాయులు జ్యోతి కే, ఎ సునీల్ కుమార్, మరియు మహిళలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





### సాంగిడిలో ఘనంగా

## తుకుడో జీ పుణ్య తిథి

### పాల్గొన్న ఎమ్మెల్యే పాయల

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 7, (ప్రజా జ్యోతి)** బేల మండలం సాంగిడిలో ని ర్వ హిస్తున్న శ్రీ సంత్ తుకడోజీ మహారాజ్ 56వ పుణ్యతిథి, మోతిజీ మహారాజ్ 27వ పు ణ్యతిథి వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సప్తహ కార్యక్ర మంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు. అంతకు ముందు పుల్లకి సేవలో ఎమ్మె ల్యే పాల్గొని పల్లకి మోశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరిం చారు. ఆధ్యాత్మిక కార్యక్రమా లు చేపడుతున్న గ్రామస్తులను అభినందించారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాం తత లభిస్తుందన్నారు. ఎమ్మె ల్యే వెంట బిజెపి నాయ కులు ప్రవీణ్ మురళీధర్ . దత్త తది తరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి












### విశ్రాంత అధ్యాపకురాలు సు జాత

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 7, (ప్రజా జ్యోతి)** మహిళలు అన్ని రంగాల్లో రా ణించాలని విశ్రాంత అధ్యాప కురాలు సుజాత పిలుపు ని చ్చారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని యాదవ సం ఘ భవనంలో సీపీఐ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో 114 వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సదస్సు నిర్వ హించారు. ఈ సదస్సు కు వి శ్రాంతి అధ్యాపకురాలు ఎస్. సుజాత, ఎన్ ఎఫ్ ఐ డబ్లు ఆదిలాబాద్ జిల్లా మాజీ ప్రధా న కార్యదర్శి కట్ట సునీత లు ముఖ్యఅథితులుగా హాజరై మహిళ దినోత్సవ ప్రత్యేకను వివరించారు. ప్రపంచ విష సం స్కృతిలో అంగడి సరుకుగా అంగలను వ్యాపారం చేస్తూ పురుషాధిక్యత కొనసాగు తుందని, పారిశ్రామికంగా అభి వృద్ధి చెందిన దేశాలలో మహి ళలు తము విలాస వ్యాపార వస్తులం కాదు మేం కూడా సం ఘాజీవులం దేనిలో తక్కువ కాదు అంటు 28/02/1909 న శ్రామిక మహిళా జీవించే హక్కును కల్పించాలని డిమాండ్ తో మొదలైన రోజు అని హిళ లపై జరుగుతున్న దాడులు అరికట్టడానికి ప్రభుత్వాలు చ ర్యలు తీసుకోవాలని షి టిం పకడ్బందగా నిర్వహించాలని కోరారు. మహిళలు చైతన్య వంతులు కావాలన్నారు. బాలికలను తప్పనిసరిగా చదివి పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళలను సన్మానించారు ఈ కార్యక్రమం లో నాయకురాళ్లు కట్ట సునీత, ఎ.సంగీత, ఎస్ కె.షబన, ఆత్రం సంగీత, కట్టస్వర్ణ, పు ష్పలత, రేణుక, కల్పన, కంబ్లె ఆశ, ఎస్ కె. ఐషా, నా శ్రీన్ బీ, రూబీ, సుశీల, కమల, మున్ని, ఆశ, తదితరులున్నారు.

# వికలాంగులకు ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డు

## వాటిపై అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 7, (ప్రజా జ్యోతి)** వికలాంగుల కు ఇక నుంచి ప్రత్యేక వైకల్యం గుర్తింపు కార్డు లు జారీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. వాటి పై వికలాంగుల కు అధి కారులు అవగాహన కల్పిం చా లని ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శు క్ర వా రం జిల్లా కలెక్టర్ రాజర్షి షా సద రం యుడిఐడి పై సంబంధిత అధికారులు, దివ్యంగులు, వై ద్యాధికారులు, ఏపిఎం లతో అవగాహన కార్యక్రమాన్ని ని ర్వహించారు.దేశవ్యాప్తంగా వి కలాంగుల కోసం జాతీయ డే టాబేస్‌ను రూపొందించే ఉద్దే శ్యంతో యుడిఐడి ఉప పథకం అమలు చేయబడుతోందనీ, యుడిఐడి ప్రాజెక్ట్ కింద, సం బంధిత రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాలు నోటిఫై చేసిన సమర్ధ వైద్య అధికారుల ద్వారా వికలాంగులకు వైకల్య ధృవీకరణ పత్రాలు , ప్రత్యేక వై కల్య గుర్తింపు కార్డులు జారీ చే యబడతాయనీ ప్రభుత్వ ప్ర యోజనాలను వికలాంగులకు అందించే వ్యవస్థలో పారదర్శ కత, సామర్థ్యాన్ని ప్రోత్సహించ డం ఈ ప్రాజెక్ట్ లక్ష్యమని పేర్కొ న్నారు. యు డి ఐ డి ( యునిక్ డి సే బి లెటీ ఐడి కార్డు ) కార్డు నమోదు ప్రక్రియ పై విసృత అ వగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ సదరం సర్టిఫికెట్ కొరకు వచ్చే ప్రజలు యుడిఐ డి కార్డు నమోదు చేసుకోవాల న్నారు. యు డి ఐ డి కార్డు కొరకు మొబైల్ నుండి గాని, మీ సేవ కేంద్రాల ద్వారా దర ఖాస్తు చేసుకోవచ్చున్నారు. గ తంలో మాదిరి కాకుండా నేరు గా పోస్టు ద్వారా దరఖాస్తుదా రులకు ఈ కార్డు చేరడం జరు గుతుందన్నారు. యుడి ఐ డి కార్డు నమోదు పై వీవోఏ, ఎస్ ఎచ్ జి సభ్యులు, పంచాయితీ కార్యదర్శులు విస్తృత అవగా హన కల్పించాలని అన్నారు. ఈ యు డి ఐ డి కార్డు ద్వారా ఇతర రాష్ట్రాల్లో కూడా లాభం పొందుతారని తెలిపారు. అ నంతరం మీ సేవ కేంద్రాల ని ర్వాహకులకు గూగుల్ మీట్ ద్వారా అవగాహనా కల్పించా రు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ పిడి రవీందర్ రాథోడ్, రి మ్స్ డైరెక్టర్ రాథోడ్ జై సింగ్, ఎ సిడిపి ఓ మిల్కా, దివ్యంగుల కమిటీ సభ్యులు, అధికారు లు, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు

## ఎమ్మెల్యే పాయల శంకర్

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 7, (ప్రజా జ్యోతి)** మున్సిపల్ అధికారులు అక్ర మాలకు పాల్పడితే చట్టపర మైన చర్యలు తప్పవని ఆది లాబాద్ ఎమ్మెల్యే పాయల్ శం కర్ అన్నారు. శుక్రవారం ము న్సిపల్ అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. పురపాలక సం ఘ అధికారులు ఇష్టం వచ్చి నట్లు డోర్ నెంబర్లు ఇవ్వడం వల్ల ప్రభుత్వ భూములు సైతం ఆక్రమణకు గురవుతున్నాయ ని ఆయన అన్నారు. ఒక్కోఇం టికి 10 నుంచి 11 డోర్ నెంబ ర్లు కూడా ఇస్తున్నారని, ఒక్క సారి డోర్ నెంబర్లు ఇచ్చిన త ర్వాత వాటిని తొలగించడం కూడా కష్టమవుతుందని, అక్ర మంగా డోర్ నెంబర్లు ఇస్తే సం బంధిత సిబ్బందిని సస్పెండ్ చేసే వరకు వదిలిపెట్టమని హెచ్చరించారు. ఇంటి నిర్మాణ అనుమతుల్లో సైతం అధికారు లు ముప్పు తిప్పలు పెడుతు న్నారని అవసరమైన అన్ని పే పర్లు ఉంటే వెంటనే అనుమ తులు ఇవ్వాలని ఆయన సూ చించారు. వేసవి కాలం వస్తు న్న నేపథ్యంలో పట్టణంలో మంచినీటి సమస్య ఎక్కడెక్క డ ఉందో గుర్తించి వాటిని పరి ష్కరించేలా ప్రణాళికలు రూ పొందించాలని ఆయన సూ చించారు. పట్టణ అభివృద్ధిలో వార్డు అధికారులు దృష్టి సా రించాలని అన్నారు. ప్రధానం గా ఏ వార్డులో ప్రభుత్వ భూ ములు ఆక్రమణలకు గురైనా, అక్రమ నిర్మాణాలు చేపట్టినా, ఆ వార్డు అధికారులదే బాధ్య త అని ఆయన అన్నారు.







# మున్సిపాలిటీలలో నిర్నిత గడువులోగా అన్ని రకాల పన్నులను వసూలు చేయాలి

## కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్7 ,(ప్రజాజ్యోతి).** నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక కలెక్టర్ సమావేశ భవనంలో మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అన్ని మున్సిపాలిటీలలో వాణిజ్య, వ్యాపార, ఆస్తి, తదితర పన్నుల వసూలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వాణిజ్య లైసెన్సుల పునరుద్ధరణ వంద శాతం పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ వాణిజ్య సముదాయాల అద్దెలను వసూలు చేయాలన్నారు. ఎక్కువగా అద్దె బకాయిలు పేరుకపోయిన దుకాణాలను సీజ్ చేయాలన్నారు. మున్సిపల్ కమిషనర్లతో సహా అధికారులందరూ క్షేత్రస్థాయిలో వెళ్లి పన్నుల వసూలు తీరును పర్యవేక్షించాలి సూచించారు. అనంతరం సోషల్ వెల్ఫేర్ పాఠశాలల అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, సాంఘిక సంక్షేమ వసతి గృహాల మౌలిక సదుపాయాల కల్పనా మరమ్మత్తుల కొరకు విడుదలైన నిధుల ద్వారా ఆయా పాఠశాలల్లో అవసరమగు మరుగుదొడ్లు, వంట గదులు, ఫ్లోరింగ్, నీటి ట్యాంకులు, బోర్డులు, ప్రహరీ గోడ గేట్ల గ్రిల్స్, తదితర మరమస్తులను పూర్తి చేయాలన్నారు. నిధులను వృధా చేయకుండా అవసరమైన మేరకు పనులను పూర్తి చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, జాదవ్ కృష్ణ, రాజేష్ కుమార్, సాంఘిక సంక్షేమ వసతి గృహ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అభివృద్దే సమాజ అభివృద్ధి



## మహిళల ఆర్థిక తోడ్పాటుకు ప్రభుత్వం చేయూత

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 7, (ప్రజా జ్యోతి)** జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సె ర్ప్ ఆధ్వర్యంలో గిరిజన మిల్లె ట్ బిస్కెట్ యూనిట్ను ప్రారం భించిన ఖానాపూర్ నియోజ కవర్గ శాసనసభ్యులు, జిల్లా క లెక్టర్ ఇంద్రవెల్లి స్వయం సహా యక సంఘాల్లోని మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని ఖానాపూర్ నియో జక వర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవా రం ఇంద్రవెల్లి మండల కేంద్రం లోని అందునాయక్ తండా ఇందిరా మహిళా సమాఖ్య కార్యాలయంలో జిల్లా గ్రామీణ భివృద్ధి సంస్థ సర్ఫ్ ఆధ్వర్యంలో గిరిజన మిల్లెట్ బిస్కెట్ యూనిట్ ను జిల్లా పాలనాధికారి రాజర్షి షా, సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం మహిళ సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు ఇందిరా మహిళ శక్తి క్యాంటిన్లు నెలకొల్పి ఆర్థికంగా ఎదగడా నికి కృషి చేస్తున్నామన్నారు. మహిళలకు ప్రత్యేకంగా అద్దె బస్సులు నడపడానికి ఇస్తు న్నామని తెలిపారు. మహిళలు తయారు చేస్తున్న బిస్కెట్లు,వంటకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజలు, వ్యాపారులు మహిళ సంఘాలు తయారు చేసిన వస్తువులను కొనుగోలు చేయాలనీ అన్నారు. అనంతరం మహిళలు తయారు చేసిన బిస్కెట్లను కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పీడీ రాథోడ్ రవీందర్,రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరిబాయి,ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖాడే ఉత్తం,ఏపీఎం రాథోడ్ రామారావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్వయ సహాయక మహిళ సంఘాలు, విఓఏలు,తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ అర్బన్ మార్చి 07 ( ప్రజాజ్యోతి)** మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, శుక్రవారం కలెక్టరెట్ సమావేశ మందిరంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాల్లోని పలు పాఠశాలల విద్యార్థులచే బాలికలు, మహిళల ప్రాముఖ్యత పై ప్రదర్శింపబడ్డ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పలువురు ఎఎన్ఎం, ఆశా, తదితర మహిళలు మాట్లాడుతూ, నిత్య జీవితంలో మహిళల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. నేటి ఆధునిక యుగంలో మహిళలు అవని నుంచి అంతరిక్షం వరకు అన్ని రంగాల్లో తమ పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అందరి ఇండ్లలో చిన్నతనం నుంచే బాలురతో సమానంగా బాలికలను పెంచాలన్నారు. బాలికలకు మంచి విద్యను అందించి, వారు జీవితంలో గొప్పగా ఎదిగేలా ప్రోత్సహించాలన్నారు. నేడు ప్రభుత్వాలు అందిస్తున్న తోడ్పాటు వల్ల మహిళలు చిన్న చిన్న వ్యాపారాలు మొదలుకొని, గొప్ప వ్యాపారవెత్తలుగా ఎదుగుతున్నారని తెలిపారు. మహిళలు అంతా తమ వ్యక్తిగత ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. దేశ, ప్రపంచ అభివృద్ధిలో మహిళలు నేడు కీలక పాత్రను పోషిస్తున్నారని తెలిపారు. కలెక్టరేట్ లో మహిళా ఉద్యోగినులకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. సోమవారం నుంచి రెండు రోజుల పాటు జిల్లాలో మహిళలకు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు.

జిల్లా సీనియర్ సివిల్ జడ్జి (జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్) జి. రాధిక మాట్లాడుతూ, మహిళలందరికీ మహిళల హక్కులు, చట్టాలు, రక్షణ లపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో వీటిపై అవగాహన కల్పించాలన్నారు. సమాజంలో అణగదొక్కబడిన మహిళలకు న్యాయ సహాయాన్ని అందిస్తున్నామని తెలిపారు. మహిళలు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. మహిళలు పరిపూర్ణంగా తమ హక్కులను పొందినప్పుడే మహిళా సాధికారిత సాధ్యమవుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, మహిళలు విద్య, ఉపాధి రంగాల్లో లింగ సమానత్వం, మహిళా సాధికారత, సాధించాలని అన్నారు. సమాజం, కుటుంబం అభివృద్ధి చెందాలంటే మహిళల చేతుల్లోనే ఉంటుందని అన్నారు. మహిళల హక్కులను కాపాడడం, సామాజిక, సాంకేతిక రంగాల్లో పురోగతిని ప్రోత్సహించాలని తెలిపారు. విద్య, ఉపాధి రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలు ముందుంటారని అన్నారు. ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక స్వావలంబన, తదితర అంశాలపై మహిళలు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. అనంతరం బేటీ బచావో బేటి పడావో కార్యక్రమం ప్రారంభించి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ఆయా ప్రభుత్వ విద్యాసంస్థల్లో నిర్వహించిన పలు పోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి కలెక్టర్, అధికారులు ప్రశంసా పాత్రాలు, అందజేసి వారిని అభినందించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన మహిళా ఉద్యోగులు, సిబ్బందికి కలెక్టర్ శాలువాతో సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. మున్ముందు మరింత ఉత్సాహంతో పనిచేసి, విధి నిర్వహణలో ఉత్తమంగా నిలవాలన్నారు. అంతక ముందు జిల్లా అధికారులు కలిసి జిల్లా కలెక్టర్ ను సన్మానించారు.

ఆ తర్వాత కలెక్టరేట్ ఆవరణలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు వేసిన ముగ్గులను కలెక్టర్ పరిశీలించి, బాగా ముగ్గులు వేసిన వారికి జ్ఞాపికలను అందజేసి, అభినందించారు. అనంతరం మొక్కలను నాటారు.

ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రత్న కళ్యాణి, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఎసిడిపిఓ నాగమణి, జిల్లా అధికారులు, ఎస్ హెచ్ జి మహిళలు, పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఎఎన్ఎం, ఆశాలు, మహిళలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారం అందించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 07 (ప్రజా జ్యోతి):** విద్యార్థుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం డైట్, చార్జీలను పెంచడం జరిగిందని, నూతన మెను ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా న్యూట్రిషన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సరైన పోషణ - ఆరోగ్య తెలంగాణ సమన్వయ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యం కొరకు ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచి నూతన మెనూ అమలు చేస్తుందని, ఈ క్రమంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ సకాలంలో మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో శారీరక, మానసిక ఎదుగుదల లోపం గల పిల్లలను గుర్తించి వారికి సకాలంలో పౌష్టికాహారంతో పాటు అవసరమైన మందులను అందిస్తూ సాధారణ స్థితికి తీసుకురావాలని, క్రమంగా తప్పకుండా విద్యార్థుల ఎత్తు, బరువు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు రక్తహీనత, ఆర్.బి.ఎస్.కె. పరీక్షలు నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.



అంగన్వాడీ కేంద్రాలలో ప్రీ-స్కూల్ పిల్లల హాజరు శాతం పెంచాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల సంక్షేమం దిశగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.ఓ. శ్రీధర్, ప్రోగ్రాం అధికారి డా. అనిల్, సి.డి.పి.ఓ.లు విజయలక్ష్మి, స్వరూపారాణి, జిల్లా సమన్వయకర్త బి.రజిత, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సూపర్వైజర్లు, పోషణ్ అభియాన్ సిబ్బంది,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అవని నుంచి అంతరిక్షం వరకు మహిళల పాత్ర కీలకం

## కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్7 (ప్రజాజ్యోతి).** మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాల్లోని పలు పాఠశాలల విద్యార్థులచే బాలికలు, మహిళల ప్రాముఖ్యత పై ప్రదర్శింపబడ్డ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పలువురు ఎఎన్ఎం, ఆశా, తదితర మహిళలు మాట్లాడుతూ, నిత్య జీవితంలో మహిళల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. నేటి ఆధునిక యుగంలో మహిళలు అవని నుంచి అంతరిక్షం వరకు అన్ని రంగాల్లో తమ పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అందరి ఇండ్లలో చిన్నతనం నుంచే బాలురతో సమానంగా బాలికలను పెంచాలన్నారు. బాలికలకు మంచి విద్యను అందించి, వారు జీవితంలో గొప్పగా ఎదిగేలా ప్రోత్సహించాలన్నారు. నేడు ప్రభుత్వాలు అందిస్తున్న తోడ్పాటు వల్ల మహిళలు చిన్న చిన్న వ్యాపారాలు మొదలుకొని, గొప్ప వ్యాపారవేత్తలుగా ఎదుగుతున్నారని తెలిపారు. మహిళలు అంతా తమ వ్యక్తిగత ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. దేశ, ప్రపంచ అభివృద్ధిలో మహిళలు నేడు కీలక పాత్రను పోషిస్తున్నారని తెలిపారు. కలెక్టరేట్ లో మహిళా ఉద్యోగినులకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. సోమవారం నుంచి రెండు రోజుల పాటు జిల్లాలో మహిళలకు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా సీనియర్ సివిల్ జడ్జి జి. రాధిక మాట్లాడుతూ, మహిళలందరికీ మహిళల హక్కులు, చట్టాలు, రక్షణ లపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో వీటిపై అవగాహన కల్పించాలన్నారు. సమాజంలో అణగదొక్కబడిన మహిళలకు న్యాయ సహాయాన్ని అందిస్తున్నామని తెలిపారు. మహిళలు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. మహిళలు పరిపూర్ణంగా తమ హక్కులను పొందినప్పుడే మహిళా సాధికారిత సాధ్యమవుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, మహిళలు విద్య, ఉపాధి రంగాల్లో లింగ సమానత్వం, మహిళా సాధికారత, సాధించాలని అన్నారు. సమాజం, కుటుంబం అభివృద్ధి చెందాలంటే మహిళల చేతుల్లోనే ఉంటుందని అన్నారు. మహిళల హక్కులను కాపాడడం, సామాజిక, సాంకేతిక రంగాల్లో పురోగతిని ప్రోత్సహించాలని తెలిపారు. విద్య, ఉపాధి రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలు ముందుంటారని అన్నారు. ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక స్వావలంబన, తదితర అంశాలపై మహిళలు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. అనంతరం బేటీ బచావో బేటి పడావో కార్యక్రమం ప్రారంభించి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ఆయా ప్రభుత్వ విద్యాసంస్థల్లో నిర్వహించిన పలు పోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి కలెక్టర్, అధికారులు ప్రశంసా పత్రాలు, అందజేసి వారిని అభినందించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన మహిళా ఉద్యోగులు, సిబ్బందికి కలెక్టర్ శాలువాతో సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. మున్ముందు మరింత ఉత్సాహంతో పనిచేసి, విధి నిర్వహణలో ఉత్తమంగా నిలవాలన్నారు. అంతక ముందు జిల్లా అధికారులు కలిసి జిల్లా కలెక్టర్ ను సన్మానించారు.అనంతరం కలెక్టరేట్ ఆవరణలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు వేసిన ముగ్గులను కలెక్టర్ పరిశీలించి, బాగా ముగ్గులు వేసిన వారికి జ్ఞాపికలను అందజేసి, అభినందించారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రత్న కళ్యాణి, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఎసిడిపిఓ నాగమణి, జిల్లా అధికారులు, ఎస్ హెచ్ జి మహిళలు, పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఎఎన్ఎం, ఆశాలు, మహిళలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నేటినుంచి బ్రహ్మోత్సవాలు

## ముస్తాబైన వెంకన్న ఆలయం






**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్7 ,(ప్రజాజ్యోతి).** నిర్మల్ జిల్లాలోని భైంసా పట్టణ కేంద్రంలో గల స్థానిక శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో 19వ వార్షిక బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభం అవుతున్నాయని ఆలయ నిర్వాహకులు సాదుల నారాయణ ,బచ్చు కళ్యాణ్ లు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినాయని వారు అన్నారు. ఈ ఉత్సవాలు త్రిదండి శ్రీ మన్నారాయణ చిన్న జీయర్ స్వామి ప్రియ శిష్యులు చక్రవర్తుల సుధన్వాచార్యులచే నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.ఉత్సవ వైధిక కార్యక్రమాలన్ని పూర్తి పాంచరాత్ర ఆగమ శాస్త్రానుగూణంగా నిర్వహించబడుతాయని అన్నారు. ఇట్టి బ్రహ్మోత్సవాలలో నేడు ఉత్సవ అనుజ్ఞ , విష్వక్సేన ఆరాధన , పుణ్యావాచనం , రక్ష బంధనము , వైనతేయ ప్రతిష్ట , నివేదన గోష్టి ఉంటుందని అలాగే ఆదివారం ఉదయం యాగశాల ప్రవేశం , అగ్ని ప్రతిష్ట , ములమంత్ర హావనం , ధ్వజారోహణం , గరుడ హెూమం , గరుడ ప్రసాద వితరణ , బలిహారణం , నివేదన గోష్టి నిర్వహిస్తామనీ తెలిపారు. అనంతరంసాయంత్రం భేరి పూజ , దేవతాహ్వానం , నివేదన గోష్టి అలాగే సోమవారం ఉదయం శాంతి పాఠం , ములమంత్ర హవనం , లక్ష్మీనారాయణ హవనం , నిత్య పూర్ణాహుతి , బలిహారణం సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణ , నివేదన గోష్టి. మంగళవారం రోజున ఉదయం శ్రీదేవి ,భూదేవి సహిత వేంకటేశ్వర స్వామి వారికి ఎదురుకొల్లు తర్వాత అభిజిత్ సుముహూర్తమున శ్రీదేవి – భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి కల్యాణ మహెూత్సవం , అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని అన్నారు. తదుపరి సాయంత్రం నిత్య హవనం , తిరువీధి ఉత్సవం , బలిహారణ , నివేదన గోష్టి , మంగళాశాసనం బుధవారం రోజున ఉదయం శాంతి పాఠం , ములమంత్ర హవనం , సుదర్శన నారసింహ హెూమం , నిత్య పూర్ణాహుతి , బలిహరణం , నివేదన , మంగళశాసనం సాయంత్రం మహిళలచే సామూహిక లక్ష్మీ కుంకుమార్చన సేవ , నివేదన గోష్టి.గురువారం ఉదయం శాంతి పాఠము , చతుస్థానర్చన , ములమంత్ర హవనం , యాగశాల బలిహరణం , మహపూర్ణాహుతి , చక్రస్నానం , నివేదన గోష్టి . సాయంత్రం ద్వాదశారాధనములు , దేవత ఉద్వసనం , శ్రీ పుష్పయాగం , ధ్వజ అవరోహణము , సప్తవర్ణములు , ప్రణయకలాహెూత్సవం, మహాకుంభ ప్రోక్షణ , ఏకాంత సేవతో ఉత్సవ పరిసమాప్తి అవుతుందని వారు తెలిపారు. ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి భక్తుల పాలిట కొంగుబంగామై విరాజిల్లుతున్న వేంకటేశ్వర స్వామిని దర్శించుకొని పునీతులవుతారని వారు తెలిపారు.